# దేవత్వము యొక్క ఉపోద్ఘాతము

## Introduction of Deity

**1 పేతురు 1, 2 అధ్యాయములకు వివరణ.**

| దేవత్వము | క్రైస్తవులు | కృప | పరిశుద్ధపరచుట | పాపము, మరణము |
|---|---|---|---|---|
| తండ్రియైన దేవుడు 1:2<br>ఆత్మ పరిశు ద్ధపరచు క్రియ. యేసు క్రీస్తు: క్రైస్తవులు మన (రాజుకు) విధే యత చూపు తారు. మనము ఆయన రక్త ప్రోక్షణ (యాజ కత్వము) కలిగి యున్నాము<br>దేవుని శక్తి: యేసు యొక్క పునరుత్థానము 1:3-5.<br>క్రీస్తు ఆత్మ ప్రవక్తలలో ఉండి. క్రీస్తు శ్రమలను గూర్చి ఆ తరువాత కలుగబోవు మహిమలను గూర్చి ప్రవచిం చెను. 1:11. | దేవుని ఏర్పరచబడి నవారు 1:2.<br>విధేయులగు పిల్లలు 1: 14-16.<br>పరదేశులై యున్నారు. 1:17.<br>విశ్వాసము, నిరీక్షణ దేవుని యందు ఉంచబడి యున్నవి. 1:20, 21.<br>క్రొత్తగా జన్మించిన శిశు వులను పోలి, ఆ పాలను అపేక్షిం చుడి. 2:3.<br>ఏర్పరచబడిన వంశమును, రాజులైన యాజక సమూహ | కృపయు, సమా ధానమును 1:2.<br>జీవముతో కూడిన నిరీక్షణ, విశేష కనికరము, క్రొత్త జన్మ 1:3-4.<br>పరలోకమందుం చబడియున్న స్వాస్థ్యము 1:3-4.<br>విశ్వాసము ద్వారా దేవునిశక్తి చేత కాపా బడుట 1:5.<br>యేసుక్రీస్తు ప్రత్యక్షమైన ప్పుడు, మెప్పు మహిమ ఘనత 1:7.<br>మీ విశ్వాసము నకు ఫలమును, అనగా ఆత్మ రక్షణను పొందుచు, | విశ్వాసము శోధనకు నిలిచినది1:6,7.<br>విశ్వాస ఫలము పొందుట 1:8,9.<br>మనస్సులను క్రి యకు సిద్ధ పరచుట, నిబ్బరమైన బుద్ధి కలిగి యుండుట, యేసు ప్రత్య క్షతపై నిరీక్షణ 1:13.<br>"నేను పరిశు ద్ధడనై యున్నాను. గనుక మీరును పరిశుద్ధులై యుండుడి" 1:14, 16.<br>యేసుక్రీస్తు ద్వారా దేవునికి అనకూల ములగు ఆత్మ సంబంధమైన బలుల | "మీ పూర్వపు అజ్ఞాన దశలో మీకుండిన ఆశల నను సరించి ప్రవర్తిం పక" 1:14, 16.<br>వ్యర్థ ప్రవర్తన నుండి విమోచింపబడి తిరి 1:18, 19.<br>"సమస్తమైన దుష్టత్వమును, సమస్తమైన కపటమును, వేషధారణను, అసూయను, సమస్త దూషణ మాటలను మాని" 2:2.<br>విశ్వసింపని వారికైతే 2:7.<br>"కట్టువారు వాక్యమున కవి ధేయులై తొట్రిల్లుచున్నారు" 2:8. |

| దేవత్వము | క్రైస్తవులు | కృప | పరిశుద్ధపరచుట | పాపము, మరణము |
|---|---|---|---|---|
| పరిశుద్ధాత్మ ద్వారా నడిపింపబడినవారి ద్వారా సువార్త ప్రకటింప బడినది 1:12.<br>మిమ్మును పిలిచినవాడు పరిశుద్ధుడు. 1:15.<br>"ప్రతి వానిని తీర్పు తీర్చు వాడు తండ్రి" 1:17.<br>"అమూల్యమైన రక్తము చేత, అనగా నిర్దోషమును, నిష్కళంకము నగు గొఱ్ఱె పిల్లవంటి క్రీస్తు రక్తము చేత" 1:19.<br>"తన ద్వారా విశ్వాసులైన మీ నిమిత్తము" 1:20, 21.<br>శాశ్వతమగు జీవ ముగల దేవుని వాక్యము 1:23. | మును, పరిశుద్ధ జనమును, దేవుని సొత్తైన ప్రజలునై యున్నారు 2:9.<br>పరదేశులును, యాత్రికులునై యున్నారు 2:11<br>స్వతంత్రులై యు న్నారు 2:16. | చెప్పన శక్య మును మహి మా యుక్తము నైన సంతోషము గలవారై ఆనందించు చున్నారు 1:8, 9.<br>యేసుక్రీస్తు ప్రత్య క్షమైనప్పుడు, విశ్వాసులైన వారికి కృప 1:13.<br>మీరు సత్యమునకు విధేయులవుట చేత మీ మనస్సు లను పవిత్ర పరచుకొనుడి 1:22, 23.<br>జీవముగల దేవుని వాక్య మూలముగా పుట్టింపబడిన వారు 1:22, 23<br>ఏర్పరచబడిన వంశము, రాజులైన యాజక సమూ హము, పరిశుద్ధ జనము, దేవుని సొత్తయిన ప్రజలు 2:9. | నర్పించుటకు పరిశుద్ధ యాజకులుగా ఉండునట్లు మీరును సజీవ మైన రాళ్లవలె నుండి ఆత్మ సంబంధమైన మందిరముగా కట్టబడుచున్నా రు 2:5.<br>దేవుని గుణాతి శయములను ప్రచురము చేయట 2:9.<br>దేవుని మహిమ పరచునట్లు 2:12.<br>"మనుష్యులు నియమించు ప్రతి కట్టడకును ప్రభువు నిమిత్తమై లోబడి యుండుడి రాజు అందరికి అధిపతి యనియు, నాయకులు దుర్మార్గులకు ప్రతి దండన చేయుటకును సన్మార్గులకు మెప్పు | "ఒకప్పుడు ప్రజగా ఉండక" 2:10.<br>"ఆత్మకు విరోధ ముగా పోరాడు శరీరాశలను విస ర్జించి" 2:11.<br>"దుష్టత్వమును కప్పి పెట్టుటకు మీ స్వాతంత్ర్య మును వినియోగ పరచక" 2:16.<br>"తప్పిదమునకై దెబ్బలు తిని నప్పుడు మీరు సహించిన యెడల మీకేమి ఘనము? 2:20.<br>"గొఱ్ఱెలవలె దారి తప్పి పోతిరి 2:25. |

| దేవత్వము | క్రైస్తవులు | కృప | పరిశుద్ధపరచుట | పాపము, మరణము |
|---|---|---|---|---|
| "ఇల్లు కట్టువారు ఏ రాతిని నిషేధించిరో అదే మూలకు తల రాయి ఆయెను" 2:7.<br>ప్రభువు దయాళు డు. 2:1.<br>సజీవమైన రాయి 2:4.<br>"ఆయన పాపము చేయ లేదు, ఆయన నోటను ఏ కపట మును కనబడ లేదు 2:22.<br>"న్యాయముగా తీర్పు తీర్చు దేవునికి (యేసు) తన్నుతాను అప్పగించుకొనెను" 2:23.<br>"మీ ఆత్మల కాపరి అధ్యక్షుడు" 2:25. | | క్రీస్తు మీ కొరకు శ్రమ పడెను 2:21.<br>"మనము పాప ముల విషయమై చనిపోయి, నీతి విషయమై జీవించునట్లు, ఆయన తానే తన శరీర మందు మనపాపములను మ్రాను మీద మోసికొనెను" 2:24. | కలుగుటకును రాజు వలన పంపబడిన వారనియు వారికి లోబడి యుం డుడి 2:13, 14.<br>దేవునికి దాసులుగా జీవించుడి 2:16.<br>సహోదరులను ప్రేమించుడి, దేవునికి భయపడుడి రాజును సన్మా నించుడి 2:17<br>క్రైస్తవ బానిసలు, మంచి మరియు దుష్ట యజ మానులకు లోబడవలెను. అది దేవునికి హితము 2:18 -20.<br>"ఇందు కొరకు మీరు పిలువ బడితిరి, క్రీస్తు కూడ మీ కొరకు బాధపడి" 2:20, 21.<br>నీతి విషయమై జీవించుడి 2:24. | |

## దేవత్వము

పేతురు తన మొదటి పత్రిక యొక్క పరిచయ క్రమములో వారు ఏర్పరచబడిన వారికి చేసిన సేవా పాత్రలను బట్టి దేవత్వము యొక్క ముగ్గురు వ్యక్తులను పరిచయం చేసినాడు (1 పేతురు 1:2; కొలొస్స 2:9; 2 కొరింథీ. 13:14). ఏర్పరచబడినవారు, తన నిత్యకుమారులుగా ఉండుటకు దేవుని చేత "ఎన్నుకొనబడిన" క్రైస్తవులు. సృష్టిలో దేవుని ఉద్దేశము పరిపక్వత చెందిన యౌవన పిల్లలను మరియు విశ్వాసులైన క్రైస్తవు లను తన కుమారులుగా కలిగియుండుట. ఇది స్పష్టమైన దేవుని చిత్తము (లూకా 18:16, 17; రోమా 8:28-30). మానవ జాతిని గురించిన దేవుని కథలో, ప్రత్యేకతను మరియు దైవత్వములోని ప్రతి వ్యక్తి పాత్ర యొక్క ఉద్దేశమును మనము అర్థము చేసికొనవలెను. ప్రజలందరు ఆయన కుమారులుగా ఉండుట, దేవుని సృష్టికి స్పష్టమైన కారణమవుట వలన; దేవుడు తండ్రి. అది ఆయన పాత్ర; అయినప్పటికి, ఎవరైతే ఆయనను ప్రేమించి, ఆయన పిల్లలుగా ఉండకోరుకొంటారో వారికే ఆయన తండ్రి. ఈ సమయములో భూమిపై జీవిస్తున్న పరిపక్వత చెందిన ఇతర ప్రజలకు, ఆయన సర్వశక్తిమంతుడైన దేవుడు.

అంధకారమైన సాతాను రాజ్యము నుండి మరియు పాపమరణముల నుండి ప్రజలను తిరిగి పొందుట దేవుని చిత్తము మరియు ఆయన చిత్తమే సార్వభౌమాధికారం (2 పేతురు 3:9). దైవత్వములో ప్రతివ్యక్తి, ప్రత్యేకమవుట వలన, ఇతర దైవిక వ్యక్తులిరువురు, ప్రేరణ మరియు ప్రవర్తనలో వారు యోధులుగా ఉండవలెననునది తండ్రి యొక్క చిత్తమైయున్నది. తన పనిని గూర్చి ప్రజలకు నిశ్చయముగా చెప్పుటకు, యేసు తరచు విధేయత చూపుటకు తన అంగీకారమును గూర్చి మాట్లాడినాడు. (యోహాను 4:34; 5:30; 6:44; 8:26; 18:36, 37). క్రైస్తవులు, "తగిన సమయమందు మిమ్ములను హెచ్చించునట్లు ఆయన బలిష్ఠమైన చేతిక్రింద దీనమనస్కులై యుండుడి" 1 పేతురు 5:6. "అయినను నా యిష్టము కాదు, నీ చిత్తమేసిద్ధించును గాక" లూకా 22:42 అని మనము యేసు ప్రభువు చెప్పిన దానిని ఇష్టపడతాము.

పరిశుద్ధాత్ముడు దేవుని ఆలోచనలను సంపూర్ణముగా ఎరిగినవాడు (1 కొరింథీ. 2:10, 11). అందుకనే, అపొస్తలులకు, మరియు ఆత్మపూర్ణులైన ఇతర ప్రజలకు ఆయన అందించిన సమాచార మును "దేవుని సువార్త" అని పిలుస్తున్నాము (1 థెస్స. 1:4-6; 2:8, 13). అదే విధముగా, యేసు బోధించిన సందేశము మరియు ఆయన దేవుని కుడిపార్శ్వమునకు తిరిగి వెళ్ళిన తరువాత ఇతరులకు అందించిన సందేశమును దేవుని వాక్యము అంటున్నాము (యోహాను 7:16; గలతీ. 1:12). క్రింది లేఖన భాగము యొక్క వెలుగులో, దేవత్వములోని ముగ్గురు వ్యక్తుల యొక్క పాత్రను గూర్చి చర్చింపబడిన దానంతటిని చదువవలెను. దయచేసి "నుండి," "ద్వారా" అను మాటలను గమనించండి.

*మనకు ఒక్కడే దేవుడున్నాడు. ఆయన తండ్రి; ఆయన నుండి సమస్తమును కలిగెను; ఆయన నిమిత్తము మనమున్నాము మరియు మనకు ప్రభువు ఒక్కడే; ఆయన యేసుక్రీస్తు; ఆయన ద్వారా సమస్తమును కలిగెను; మనము ఆయన ద్వారా కలిగినవారము. 1 కొరింథీ. 8:6*

"తన్ను మృతులలో నుండి లేపి తనకు మహిమ నిచ్చిన దేవునియెడల తన ద్వారా విశ్వాసులైన మీ నిమిత్తము, కడవరి కాలముల యందు ఆయన ప్రత్యక్షపరచ బడెను. కాగా మీ విశ్వాసమును నిరీక్షణయు దేవునియందు ఉంచబడియున్నవి" 1 పేతురు 1:20, 21 అన్నాడు పేతురు. యేసు క్రీస్తును ప్రకటించుట కొరకైన మన ఆసక్తిలో "ఎవరి కుటుంబమునకు మనము చెందియున్నామో" దానిని గూర్చి క్రైస్తవులు కలవరపడకూడదు (హెబ్రీ. 3:6). తండ్రియైన దేవుడు, తన సొంత "భవిష్యద్ జ్ఞానము" ప్రకారము సంఘ సభ్యులను ఎన్నుకొనియున్నాడు (1 పేతురు 1:2). Proginosko అను గ్రీకు మాటనుండి భవిష్యద్ జ్ఞానము అను మాట తర్జుమా చేయబడినది. (Pro-ముందు; ginosko- తెలిసికొనుట). "ముందుగా ఎరిగియుండుట," అని తర్జుమా చేయబడిన గ్రీకు పద సముదాయపు మూలము నుండి అది వచ్చినది. "జగత్తు పునాదికి ముందు" అను మాటననుసరించి-ఈ పద సముదాయము ఎన్ను కొనుట/ముందు ఎరుగుటగా తర్జుమా చేయబడినది (1 పేతురు 1:20). జగత్తుపునాది వేయబడకమునుపు దేవుని మనస్సులో ఏముందో అక్కడ నుండి మన బైబిలు పఠనము ప్రారంభించబడవలెను (యోహాను 1:1, 2; 17:5, 24; హెబ్రీ. 1:10; 1 కొరింథీ. 2:7; ఎఫెసీ. 1:4-6; 2 తిమోతి 1:9; తీతు. 1:2).

రోమా 8:29లో ముందుగా నిర్ణయించెను అను మాట సరిగా అర్థము చేసికొనవచ్చును. "దేవుడెవరిని ముందు ఎరిగెనో వారు తన కుమారునితో సారూప్యము గల వారవుటకు వారిని ముందుగా నిర్ణయించెను" గ్రీకు proorizo, అనగా ముందుగానే గుర్తించుట. "వారు" అనగా వారి అంతరంగ పురుషుని యొక్క శీలము, వ్యక్తిత్వములో క్రీస్తులా ఉన్న అనేకమంది కుమారులు కావలెనని, దేవుడు ప్రపంచములను సృష్టింపక ముందే ప్రణాళిక వేసియున్నాడు. దేవుడు దానిని ముందుగా ఎరిగియుండుటవలన, "ఆదామునందు," మనిషి పతనమైనప్పటికిని అది సంభవిస్తుంది (1 కొరింథీ 15:22). తండ్రి చేత యేసు ప్రభువు ఎలా ఎన్నుకొనబడినాడో, "ఆయన ద్వారా" తన ప్రణాళికను బలపరచుటకు అవసరమైన కృపను దేవుడు ఎలా ఇవ్వజూపాడో పేతురు గ్రహీతలకు గుర్తు చేసియున్నాడు. యేసుక్రీస్తు ద్వారా ఈ లోకమును, మరియు మానవ జాతిని దేవుడు సృజింపక ముందు ఆయన ఆ ప్రణాళిక కలిగియున్నాడు (1 పేతురు 1:18-25; కొలొస్స. 1:15-17; హెబ్రీ. 1:10).

ఆది.1:26; 3:22లో కనుగొనబడిన "మన, మనము" అను బహువచన సర్వ నామము ద్వారా సృష్టికార్యములో కలిసియున్న దైవత్వములోని ముగ్గురు వ్యక్తులను మనము అర్థము చేసికొనవచ్చును. దేవుడు ఏమి ముందుగా నిర్ణయించెనో, మరియు ఎరిగియుండెనో, అది "క్రీస్తునందు" ఆయనను ప్రేమించువారికి సమకూడి జరుగుచున్నవని అపొస్తలుడైన పౌలు వివరించి యున్నాడు (ఎఫెసీ. 1:3-14). "దేవుని మర్మమై యున్న జ్ఞానము" మానవజాతి యొక్క సహజ అవసరతయైన మహిమకొరకు, క్రీస్తు శరీరముగా పనిచేయు సంఘమునందు ఎలాతృప్తిని కనుగొంటుంది, అను దానికి ఇది ఒక జవాబు (1 కొరింథీ. 2:7; ఎఫెసీ. 1:22, 23).

పౌలు ఎఫెసీ సంఘమునకు వ్రాసిన తన పత్రికలో, దేవుని ప్రణాళికకు **యేసు క్రీస్తు మరియు పరిశుద్ధాత్మ** యొక్క సహాయము అవసరమైయున్నదని బయలుపరచినాడు. పిలువబడినవారు, మన ప్రభువుగా యేసుకు విధేయత చూపవలెను. ఆయన తన స్వరక్తముతో యాజక ధర్మమును కూడ నిర్వర్తించినాడు (1 పేతురు 1:2). ఆయన ప్రభువు మరియు క్రీస్తు (అపొ. కార్య. 2:36). క్రీస్తు సంఘము కొరకు, రక్షకుడిగా పనిచేసియున్నాడు (అపొ. కార్య. 5:31). హెబ్రీ పత్రికనందు మనము యేసును గూర్చి రాజుగా తెలిసికొనియున్నాము; గాని తన కుమారుని గూర్చియైతే, "దేవా నీ సింహాసనము నిరంతరము నిలుచునది, నీ రాజదండము న్యాయార్థమయినది" హెబ్రీ. 1:8. యేసును గూర్చి మనము ప్రధానయాజకునిగా ఎరిగి యున్నాము: "ఆకాశ మండలము గుండ వెళ్ళిన దేవుని కుమారుడైన యేసు అను గొప్ప ప్రధానయాజకుడు మనకు ఉన్నాడు గనుక మనము ఒప్పుకొనిన దానిని గట్టిగా చేపట్టుదుము" హెబ్రీ. 4:14. "దేవుని కుడి పార్శ్వమునుండి" యేసు పనిజేస్తుండగా తండ్రి చిత్తమును నెరవేర్చుట కొరకు ఆయన ప్రస్తుత పాత్ర ఇది (అపొ. కార్య. 7:56).

దేవుని కుమారత్వ ప్రణాళిక కొరకు ప్రతి క్రైస్తవుని పరిశుద్ధపరచుట పరిశుద్ధాత్ముని పాత్ర. (లూకా 6:35; తీతు. 3:6). "నేను పరిశుద్ధుడనైయున్న ప్రకారము మీరును పరిశుద్ధులై ఉండుడి." అనునది దేవుని చిత్తము మరియు సంఘ సభ్యుల పరిశుద్ధత కొరకు పరిశుద్ధాత్ముని ప్రధాన సమర్పణ (1 పేతురు 1:16; గలతీ. 5:16-18, 22, 23; ఎఫెసీ. 3:14-19). ఆయన పనిముట్లలో ఒకటి దేవుని వాక్యము (1 పేతురు 1:12; 2 పేతురు 1:20, 21; 2 తిమోతి 3:16, 17). "యేసుక్రీస్తు బయలుపరచుటవలననే అది నాకు లభించినది" గలతీ. 1:12 అని పౌలు చెప్పినాడు. 1 కొరింథీ. 2:10-13లో పరిశుద్ధాత్మ ద్వారా దేవుని వాక్యము అతనికి ఎలా వచ్చినదో వివరించినాడు.

పరిశుద్ధాత్ముని యొక్క మరియొక పనిముట్టు విశ్వాసులైన క్రైస్తవులందరితో సహవసించుట (2 కొరింథీ. 13:14). "ఆత్మ మిమ్మును పరిశుద్ధపరచుటవలనను, మీరు దేవుని సత్యమును నమ్ముటవలనను" 2 థెస్స. 2:13-15 అనునది క్రైస్తవుల ఆత్మల రక్షణ కొరకు దేవుని ప్రణాళికలో ముఖ్యభాగమైయున్నది. "ఆత్మచేత శరీర క్రియలను చంపుటకు" రోమా 8:13, మనకు సహాయము

చేయుటకు పరిశుద్ధాత్ముడు దేవుని పిల్లల కొరకు సహాయము చేయు ఇతర మార్గములను గూర్చి తెలిసికొనుటకు దయచేసి రోమా 8:5-17 చదువుము. దీనిని గమనింపబడనివ్వండి: క్రైస్తవుల పరిశుద్ధత కొరకు పరిశుద్ధాత్ముని పని లేకుండ, యేసుక్రీస్తు పాత్ర పై నిలుపబడిన విశ్వాసము ఒక్కటి మాత్రమే "మన ఆత్మలకు రక్షణ" ఇవ్వనేరదు (1 పేతురు 1:9). క్రైస్తవుల పరిశుద్ధత కొరకు పరిశుద్ధాత్ముని పరిశుద్ధపరచు క్రియ, వ్యక్తిగత ఆత్మల భద్రత; రక్షణ కొరకు దేవుని చిత్తములో ఒక భాగమైయున్నది (1 పేతురు 1:15, 16; హెబ్రీ. 12:14). పవిత్రత, పరిశుద్ధత అను రెండు మాటలు, hagiasmos అను గ్రీకు మాట నుండి తర్జుమా చేయబడినవి.

క్రైస్తవుల ఆత్మల రక్షణ కొరకు దైవత్వములోని ముగ్గురు వ్యక్తుల యొక్క పనిని మనము అనుభవించుటకు సహాయపడుటకు పైన ఇవ్వబడిన చార్టును దయచేసి మరల ప్రయత్నించండి. మానవ జాతి యొక్క ఆత్మల రక్షణ, మనము పాపక్షమాపణ పొందుట కంటె ఎక్కువ చేర్చబడి యున్నది. (1 పేతురు 1:9). చార్టులో "పరిశుద్ధ పరచబడుట," "పాపులు" అను శీర్షికల క్రింద ఉన్న లేఖనములను చూడండి. క్రైస్తవులు పాపముల విషయమై మరణించి, "నీతి విషయమై జీవించువారు" 1 పేతురు 2:24. ఇది మన తండ్రి చిత్తము.

## చర్చ కొరకైన ప్రశ్నలు

1. మానవ జాతి యొక్క సృష్టి కొరకైన దేవుని ఉద్దేశము, దైవత్వము ద్వారా కొన్ని పాత్రలు నెరవేర్చబడుటకు ఎలా నిశ్చయింపబడినది?
2. సృష్టిలో దేవుని ఉద్దేశమును అంగీకరించని పరిపక్వత చెందిన ప్రజల కొరకు దైవత్వములోని ఎన్ని విభిన్న పాత్రలు పనిజేసినవి? క్రైస్తవుల కొరకు ఎన్ని విభిన్న పాత్రలు పనిజేసినవి?
3. దేవుడు, యేసుక్రీస్తు పాత్రల మధ్య స్పష్టమైన ప్రత్యేకత కలిగియుండుటకు1 కొరింథీ 8:6లో అపొస్తలుడైన పౌలు మనకెలా సహాయం చేసినాడు? 1 పేతురు 1:21లో పౌలు చెప్పిన దానికి పేతురు ఎలా జత చేసినాడు? యేసుక్రీస్తు దేవుడా?
4. లోకము సృష్టింపబడకమునుపు మానవ జాతిని గూర్చిన ఎన్నికలన్ని ఎవరు చేసి యున్నారు? ఎవరి ద్వారా ప్రపంచములు నిర్మింపబడినవి?
5. ముందుగా నిర్ణయింపబడినది సాధ్యమగుటకు యేసుక్రీస్తు ఎలా కారణమ య్యాడు?
6. సృష్టి కార్యము నందు దైవత్వములోని కనీసం ఇద్దరు వ్యక్తులు పాత్రలు కలిగి యున్నారని మనకెలా తెలుస్తుంది?
7. మానవ జాతిని సృజించుట కొరకు దేవుని ఉద్దేశములో ఈ అంత్యదినముల కాలములో పరిశుద్ధాత్ముడు ఎందుకు అధికముగా చేర్చబడియున్నాడు.
8. ముందటి తరములోని దేవుని ప్రజలతో పరిశుద్ధాత్ముడు మమేకమైనదానికంటే, క్రైస్తవులతో అధికముగా మమేకమైయుండుట ఎందుకు సందిగ్ధమైనది?